


# నవభూమి
## పాలమూరు
అనుబంధం

07 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# మహిళల, బాలికల భద్రతకు 'భరోసా' పెద్దపీట

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- మహిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి
- భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ







**వనపర్తి ఫిబ్రవరి 06(నవభూమి ప్రతినిధి):** భరోసా కేంద్రం ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం కల్పించడం జరుగుతుందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. అత్యాచార బాధితులకు, వైద్య,న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైన తేది: ఫిబ్రవరి 06, 2024 నుండి ఒక సంవత్సరం ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధితులుగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లాఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్ సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రాన్ని ఫిబ్రవరి 06, 2024 నాడు ప్రారంభించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో, అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్, కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాలలలో తరుచూ అవగాహన (ప్రవేశం అఫ్ చైల్డ్ సెక్సువల్ ఆబుసే) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖీ సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అదించడం జరుగుతుందని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 47కేసులు నమోదు కాగా 37 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 6 మంది బాధిత మహిళలకు 87 వేల 500 వందల రూపాయలు అందించడం జరిగిందనీ. పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ భరోసా బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంజిత్ గగ్వార్, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సుధారాణి, వనపర్తి సీఐ కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై బాలయ్య, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శిరీష, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు, భరోసా సిబ్బంది, భరోసా బాధితులు, షీ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సాగర సంగం నూతన అధ్యక్షులుగా సూరం ప్రభాకర్ సాగర్



**వనపర్తి ఫిబ్రవరి 6 (నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం నూతన సాగర సంగం (ఉప్పరి) అధ్యక్షులుగా సూరం ప్రభాకర్ ను ఒకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ సాగర సంగం అధ్యక్షులు రాధాకృష్ణ తెలిపారు. సాగర సంగం ఉపాధ్యక్షులుగా కె.విష్ణు సాగర్ ఈ సందర్భంగా నూతన సాగర సంగం అధ్యక్షులు సూరం ప్రభాకర్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షులు సహకార సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సంఘానికి అందుబాటులో ఉండే సేవలు అందిస్తామని అన్నారు. సంఘం సభ్యులు అందరూ సహకరిస్తే సంఘానికి అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ సాగర్, ఆవుల రాజు, సూరం శ్రీనివాసులు, షోరూం గోపాల్, లోకేష్, కడుకుంట్ల రవి, సూరం గోవర్ధన్, కడుకుంట్ల శేఖర్, గడ్డపార సత్యనారాయణ, మాడల్ ప్రవీణ్ సాగర్, బంజర బాలరాజ్, కాసాని శివ సాగర్, మోత్కల విష్ణుసాగర్, సూరం జానకి రాముడు,బంజర రవి, రాకేష్, ఎమ్మెస్ బాబు, సాయి కిరణ్, సాగర మన్యంకొండ, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధువుని (కాబోయే) ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు ఫిబ్రవరి 06 (నవభూమి):** పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామంలో పత్రిక విలేఖరి అయిన మిద్దె రాములు కుమార్తె మనీషా వివాహ వేడుక శుక్రవారం ఉండగా కాబోయే వధువుని ఆశీర్వదించి అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కర్రె స్వామి పెద్దింటి వెంకటేష్ వేణురెడ్డి జగన్నాధం నాయుడు మేకల యల్లయ్య సాయి సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ జూదం వెంకటేష్ మొగులన్న వీరస్వామి కావలి వెంకటస్వామి గుడిసె వేణు వసంత్ కర్ణాకర్ చెంద్రాయుడు బిసన్న లక్ష్మణ్ కావలి బొజ్జన్న బుచ్చన్న కృష్ణ సంజీవులు గ్రామ నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర దేవస్థానానికి విరాళం

**పెబ్బేరు ఫిబ్రవరి 06 (నవభూమి):** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవస్థానం నిర్మాణానికి ,పెబ్బేర్ భవన కార్మికుల సంఘం వారు గుడి నిర్మాణం కోసం 30121/- రూపాయలు విరాళంగా అందజేయడం జరిగినది. వారి కుటుంబాలకు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయని కోరుకుంటూ ఇట్టి కార్యక్రమంలో రామలింగేశ్వర దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### ఉపాధ్యాయులను పూలబోకేతో

# అభ్యర్థించిన అధ్యాపకులు





**పెబ్బేరు ఫిబ్రవరి 6 నవభూమి:** అధ్యాపకులు జిల్లా ఉన్నత పాఠశాల శాఖాపూర్ గ్రామం వెళ్లడం జరిగింది. ఆ పాఠశాలలో ఈ సంవత్సరం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పై చదువులు చదువుకోవడానికి, ఇంటర్మీడియట్ లో అడ్మిషన్స్ వచ్చే అకాడమీ ఇయర్ జూన్ లో పొందడానికి మా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరులో చేరవలసిందిగా శాఖాపూర్ పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ క్లాసు, కళాశాల అధ్యాపకులు సి కృష్ణయ్య, నవీన్ కుమార్ ఇవ్వడం జరిగింది. మన మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మనలాంటి పేద వర్గాల విద్యార్థులు అభ్యసించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని. ఆ కళాశాల సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాలలో పనిచేసే మేమందరం మీ ఉన్నతికై మీ భవిష్యత్ అందరి చదువుల అభివృద్ధికై మేమందరం నిరంతరం పాటు పడతామని క్రమశిక్షణ అంకితభావంతో కూడిన చదువును మీకు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా బద్ధకం వాయిదా వేయడం తప్పించుకునే తత్వం విద్యార్థులు విడనాడాలని తెలియజేశారు. విద్యార్థులు ఎప్పుడు కూడా నిరంతరం భవిష్యత్తు నిర్మాణం కోసం కష్టపడి చదవాలని, గొప్ప గొప్ప దేశభక్తి నాయకులను ప్రేరణగా తీసుకోవాలని, మాజీ రాష్ట్రపతి, సైంటిస్ట్ కీర్తిశేషులు అబ్దుల్ కలాం ఆచరించిన ఆదర్శాలను ఆదర్శంగా విద్యార్థులు తీసుకోవాలని అక్కడే విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారుచేశారు. మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఈసి, హెచ్ ఈ సి తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం గ్రూపులు ఉన్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం మా కళాశాల నుండి ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు మంచి మార్కులతో రాణిస్తున్నారని మ కళాశాల గుర్తుకు తీసుకొస్తున్నారని తెలియజేశారు. ఆ శాఖాపూర్ పాఠశాల ఉపాధ్యాయులను మీ విద్యార్థులను మా కళాశాలలో చేర్పించడానికి ప్రోత్సహించి ప్రభుత్వ కళాశాలలకు సహాయ సహకారాలు తోడ్పాటు అందించవలసిందిగా ఆ పాఠశాల ఉపాధ్యాయులను పూల బొకే అందజేస్తూ అభ్యర్థించడం జరిగింది. జిల్లా ఉన్నత పాఠశాల శాఖాపురం గజిటెడ్ హెచ్ఎం మల్లికార్జునుడు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలు ప్రభుత్వ పాఠశాలలు మనమందరం ప్రభుత్వ సెక్టార్ లో పనిచేస్తున్నాం కళాశాల అభివృద్ధికై ఖచ్చితంగా మేమంతా ఉపాధ్యాయులు అందరూ కూడా మీకు తోడ్పాటును అందిస్తామని, మా పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు మీ కళాశాలలో కచ్చితంగా చేరుతారని, ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు వచ్చి చేరుతున్నారని, మీరు మేము ప్రభుత్వ సెక్టార్ లో పనిచేస్తున్నాం పేద బడుగు బలహీన వెనుకబడిన వర్గాల విద్యార్థుల అభివృద్ధి మన అందరి ప్రధాన ధ్యేయం అని తెలియజేశారు. విద్యార్థుల చదువుల ఉన్నతికే మనమందరం కలిసి కట్టుగా పనిచేసే సహకరించుకుందాం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య , ఇంగ్లీష్ అధ్యాపకుడు నవీన్ కుమార్, ఆ పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.


### క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు క్రీడాకారులను

# అన్ని విధాలుగా ప్రోత్సహిస్తాం

- రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కనపర్చి జిల్లాకు మధ్య పేరు తీసుకురావాలి
- మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2025 పథకాలు సాధించిన సిబ్బందికి అభినందన
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ఫిబ్రవరి 06(నవభూమి ప్రతినిధి):**క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజుల క్రితం ముగిసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన 1) ఏ, యాదగిరి ఎఆర్ ఓసి-2017 తైకాండ లో బంగారు పతకం 2) ఇ.ఈశ్వర్ ఎర్ పిసి - 2253 కరాటేలో వెండి పథకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గురువారం తన ఛాంబర్ లో శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూవనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా, నూతనతేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడాలలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సహిస్తూన్నామని పేర్కొన్నారు. క్రీడా పోటీల ద్వారా వివిధ రకాల పోలీస్ విభాగాల మధ్య సుహృద్భావ వాతావరణం, సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడా పోటీలో పాల్గొనడం ద్వారా సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు వివిధ క్రీడల్లో తమకున్న ప్రత్యేక ప్రతిభను ఇటువంటి పోటీల్లో పాల్గొని ప్రదర్శించాలని దాంతోపాటు ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కూడా అదే అంకితభావాన్ని ప్రదర్శించాలని సూచించారు. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కనపర్చి జిల్లాకు మధ్య పేరు తీసుకురావాలని ఎస్పీ ఆశభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళాల అదనపు ఎస్పి వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నవభూమి వరంగల్

అనుబంధం

07 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## రైస్,రెడ్ చిల్లి,గ్రానైట్ ఎగుమతుల

# పెంపుకు చర్యలు



**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 6, నవభూమి:** గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఎగుమతుల ప్రోత్సాహ కమిటీ యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నుండి ఎగుమతులను పెంపొందించడానికి ప్రత్యేకమైన కార్యాచరణ, ప్రణాళికను సిద్ధం చేయాలని, ఉత్పత్తి అయ్యే రెడ్ చిల్లి, గ్రైనేట్, రైస్ తదితర ముడి సరుకుల ఎగుమతులను మరింత పెంచడానికి పరిశ్రమల శాఖ వ్యాపారులు కృషి చేయాలని సూచించారు. అందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ ప్రకారం, రైస్, రెడ్డి చీల్లి, గ్రైనేట్ తదితర వ్యాపారాలకు సంబంధించి విభాగాల వారీగా సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీల ద్వారా జిల్లాలో ఉత్పత్తి అయ్యే ముడి సరుకులను మరింత వ్యాపార అభివృద్ధి చేయుటకు తీసుకోవలసిన చర్యల పై సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు రైస్, పామ్ ఆయిల్, మిర్చి పంట, ఉత్పత్తులు ఎగుమతి చేయాలని సూచించారు,జిల్లాలో 70రైస్ మిల్లులు, 11 స్టోన్ క్రషర్స్, 3 చిల్లి ప్రాసెసింగ్ యూనిట్స్ , 6 కాటన్ జిన్నింగ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 5 కోల్డ్ స్టోరేజీలు , 50 గ్రైనేట్ మైనింగ్ ల ద్వారా వ్యాపార అభివృద్ధి చేయాలని, జిల్లాకు సంబంధించిన ఉత్పత్తులను జాతీయ అంతర్జాతీయ రాష్ట్ర



స్థాయిలలో జరిగే ట్రేడ్ ఫెయిర్లలో ప్రదర్శించాలని సంబంధిత శాఖ అధికారులకు, యజమానులకు తెలిపారు.ఈ యాక్షన్ ప్లాన్ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డిజిఎఫ్టి కె వి ఎస్ శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శీలం శ్రీమన్నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, డి ఏ ఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎడి మైనింగ్ వెంకటరమణ, డి హెచ్ ఓ మరియాన్న, రైస్ మిల్లర్లు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## కాటారం మండల కేంద్రంలో

# ఇసుక లారీ బీభత్సం






## కుల గణన సర్వేను పారదర్శకంగా శాస్త్రీయంగా

# నిర్వహించాం

◆ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**కాటారం,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కుల గణన పై ప్రతి పక్షాలు ప్రజల్ని తప్పు దోవ పట్టించొద్దని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో కోరారు. ఇది రాజకీయాలు చేసేందుకు సరైన సమయం కాదంటూ ప్రతిపక్షాలకు హితవు పలికారు.కుల గణన సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించాం అని అన్నారు.పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఇంటింటి కెళ్లి వివరాలను సేకరించాం అన్నారు.ఆ సమాచారం ఆధారంగానే నివేదికను రూపొందించామని, అయినా కొందరు పని గట్టుకుని నిరాధార ఆరోపణలు చేస్తూప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను అశాస్త్రీయంగా నిర్వహించిందని,పారదర్శకతకు పాతరేసి తప్పుల తడకగా నివేదికను తయారు చేసిందని పేర్కొన్నారు.సర్వే చేయించిన వారు ఆ వివరాలను ప్రజల ముందు పెట్టలేక పోయారన్నారు.శాసనసభలో పెట్టే సాహసం చేయలేదు.ఆ సర్వేకు ఎటువంటి ప్రామాణికత లేదు.అయినా దాని ప్రస్తావన 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు తెస్తున్నారు. ఆ తప్పును మేం సరిదిద్దాం. అందుకు మమ్మల్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం ఎంత వరకు సమంజసం అంటూ ప్రశ్నించారు.ప్రతిపక్షాలు బీసీలపై ఇప్పుడు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయనీ అన్నారు.ఇప్పటికీ, ఎప్పటికీ బీసీలకు అండగా నిలబడేది కాంగ్రెస్ పార్టీనే,మాటల్లో కాదు, చేతల్లో చేసి చూపిస్తాం అని తెలిపారు.రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకు రూపొందించిన బీసీ డిక్లరేషన్ ను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని, ఇందులో ఎలాంటి సందేహం లేదు' అని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కచ్చితంగా కేటాయిస్తాం అన్నారు.కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్త శుద్ధిని నిరూపించు కుంటామని,మరి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ మాట చెప్పగలవా అంటూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రశ్నించారు.రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే మేం చేశామని, అందులో కుల గణన కూడా ఒకటనీ,అది చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక నిరాధార ఆరోపణ లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు.వారికి బీజేపీ నేతలు కూడా వంత పాడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు తామని ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ప్రజలను కోరుతున్నామన్నారు.మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు అని ప్రతిపక్షాలకు సూచించారు.

